తెలుగు - బోధనా పద్ధతులు

# భాషా శాస్త్ర గ్రంథాలు – రచయితలు

1. భాషా శాస్త్ర పరిచయం – బొడ్డుపల్లి పురుషోత్తం
2. అభినవ చార్యకము – గొడవర్తి సూర్యనారాయణ
3. భాష ఆధునిక దృక్పథం – పోరంకి దక్షిణామూర్తి
4. ఆంధ్ర భాషా బోధనా సర్వస్వం – శ్రీ రామచంద్రుని వేంకటశేషయ్య
5. మాతృభాషలో ప్రాథమిక విద్య – అట్లూరి పురుషోత్తం
6. భాషాశాస్త్రం – భాషా బోధన – కె.వి.వి.యల్. నరసింహారావు
7. లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా – సర్ జార్జ్ గ్రియర్‌సన్
8. ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు – ఆచార్య పి.యస్. సుబ్రహ్మణ్యం
9. తెలుగు వాక్యం – ఆచార్య చేకూరి రామారావు
10. లిపి పుట్టుపూర్వోత్తరాలు – ఆచార్య తిరుమల రామచంద్ర

## మాతృభాష బోధన – లక్ష్యాలు, స్పష్టీకరణలు

రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (SCERT) 1973–74 విద్యా సంవత్సరంలో హైదరాబాద్‌లో మాతృభాషా బోధనకు సంబంధించి స్కూల్ లెవల్ సెమినార్‌ను నిర్వహించింది. తెలుగు భాషా పండితుల అభిప్రాయాలను సేకరించి, మాతృభాష బోధనా లక్ష్యాలను రూపొందించారు. అవి:

1. జ్ఞానం
2. అవగాహన
3. అభివ్యక్తి లేదా అభివ్యంజనం
4. వినియోగం లేదా భాషోపయోగం
5. భాషాభిరుచి
6. రసానుభూతి
7. సృజనాత్మక శక్తి
8. సముచిత మనోవైఖరులు
9. సంస్కృతి సంప్రదాయాలు
10. భాషాంతరీకరణ సామర్థ్యం

## గతంలో అడిగిన ప్రశ్నలు

**1. భాషకు మూలం?**

1) వాక్యం 2) అర్థం 3) పదం 4) ధ్వని

**2. మాక్స్‌ముల్లర్ ప్రతిపాదించిన భాషావాదం?**

1) ధ్వన్యనుకరణ సిద్ధాంతం 2) ధాతు జన్యవాదం 3) డింగ్ డాంగ్ వాదం 4) భగవదత్తము

www.sakshieducation.com

3. భాషకు మూలం కొన్ని ధాతువులే అని ప్రతిపాదించినవారు?
   1) నోమ్‌చామ్‌స్కీ 2) బ్లూమ్‌ఫీల్డ్ 3) కాత్యాయనుడు 4) యాస్కాచార్యుడు

4. లింగ్విస్టిక్ సర్వేలో తెలుగు మాండలికాల గురించి సవివరంగా తెలియజేసిన భాషా శాస్త్రవేత్త?
   1) హెన్రీ వెండ్ 2) సర్.సి.పి. బ్రౌన్ 3) గ్రియర్సన్ 4) గిడుగు రామ్మూర్తి పంతులు

5. 'ఉండుద్ది, వచ్చుద్ది' మొదలైన క్రియా పదాలు వాడుకలో ఉన్న జిల్లా?
   1) తూర్పు గోదావరి 2) పశ్చిమ గోదావరి 3) కృష్ణా 4) గుంటూరు

6. వ్యవహారంలో 'ఉణ్యాది' అనే క్రియారూపం కనిపించే జిల్లా?
   1) శ్రీకాకుళం 2) నెల్లూరు 3) ఆదిలాబాద్ 4) తూర్పు గోదావరి

7. మాటకు రాత సన్నిహితంగా ఉండి, వక్త భావాన్ని శ్రోత సులభంగా గ్రహించడానికి వీలుపడే భాషా విశేషాన్ని ఏమని పిలుస్తారు?
   1) వ్యావహారిక భాష 2) గ్రాంథిక భాష 3) సరళ గ్రాంథిక భాష 4) మాండలిక భాష

8. 'ఋణం' అనే మాటను 'రునం'గా, 'ఉలువలు' అనే మాటను 'పలువలు'గా, 'వీరయ్య' అనే మాటను 'ఈరయ్య'గా పలికితే... ఆ ఉచ్చారణ దోషం?
   1) సమ స్వరరాహిత్య దోషం 2) సమ వేగరాహిత్య దోషం
   3) వేగోచ్చారణ దోషం 4) ధ్వనులను తారుమారు చేసే దోషం

9. సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకో గలగడం అనే భాషాబోధన లక్ష్యానికి స్పష్టీకరణ?
   1) ధ్వన్యర్థాన్ని గ్రహించడం
   2) కవి సమ్మేళనాల్లో పాల్గొనడం
   3) పురాణేతిహాసాల్లోని విశేషాలను వివరించడం
   4) శైలిలో ప్రత్యేకతను చూపడం

10. అవగాహనకు సంబంధించిన స్పష్టీకరణ?
   1) నిగూఢార్థాన్ని కనుగొనడం 2) జ్ఞప్తికి తెచ్చుకోవడం
   3) సాహిత్య ప్రసంగాల్లో పాల్గొనడం 4) అలంకారాల విశిష్టతను గ్రహించడం

11. విద్యార్థులు సన్నిహిత సంబంధం ఉన్న అంశాల మధ్య ఉన్న సామ్య భేదాలను కనుగొంటారు – అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?
   1) సృజనాత్మకత శక్తి 2) అవగాహన 3) భాషాభిరుచి 4) భాషాజ్ఞానం

12. ధ్వని, శైలి, రసం, అలంకారాలు, ఛందస్సు మొదలైన అంశాలతో కూడిన జ్ఞానరాశి?
 1) భాషా జ్ఞానం 2) విషయ జ్ఞానం 3) సాహిత్య జ్ఞానం 4) సామాజిక విజ్ఞానం

13. కిందివాటిలో గ్రహణ శీలాలు?
 1) భాషణం, లేఖనం 2) శ్రవణం, పఠనం 3) పఠనం, భాషణం 4) శ్రవణం, లేఖనం

14. 'చూపుమేర', 'పలుకుమేర'ల ప్రస్తావన ఉన్న నైపుణ్యం?
 1) శ్రవణం 2) భాషణం 3) పఠనం 4) లేఖనం

15. విద్యార్థి చూపు మేరను, పలుకు మేరతో పాటు పెంపొందించుకోకపోవడం వల్ల ఏర్పడే పఠన దోషం?
 1) సమ వేగ రాహిత్య దోషం 2) సమ స్వర రాహిత్య దోషం
 3) దృష్టి ఆవర్తిత దోషం 4) వేగోచ్చారణ దోషం

16. పఠన లేఖనాల్లో పఠనాన్ని స్తబ్ధాంశంగా పేర్కొంటారు. అయితే లేఖనం?
 1) శబ్దాంశం 2) కారకాంశం 3) లక్షణాంశం 4) ప్రేరణాంశం

17. విరామకాల సద్వినియోగానికి ఉపకరించేది?
 1) క్షుణ్న పఠనం 2) విస్తార పఠనం 3) దృష్ట లేఖనం 4) దూర శ్రవణం

18. ఉక్తలేఖనం కలిగించే ప్రయోజనం?
 1) లేఖనంలో సమత 2) రాతలో స్పష్టత 3) రాతలో భంగిమ 4) లేఖనంలో వేగం

19. భాషా బోధనలో మొదట చేపట్టాల్సిన చర్య?
 1) వాచక చర్య 2) వాచిక చర్య 3) పఠన చర్య 4) ప్రదర్శన చర్య

20. 'ఉక్తరచన' ద్వారా ఏ భాషా నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు?
 1) భాషణం 2) శ్రవణం 3) లేఖనం 4) పఠనం

21. గ్రంథాలయాలు, పఠనాలయాల్లో విజ్ఞానం, వినోదాన్ని పెంచుకోవడానికి స్వయంకృషి తో చేసే పఠనం?
 1) విస్తార పఠనం 2) ప్రకాశ పఠనం 3) క్షుణ్న పఠనం 4) మౌన పఠనం

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 4 | 4) 3 | 5) 4 | 6) 2 | 7) 1 | 8) 4 |
| 9) 3 | 10) 1 | 11) 2 | 12) 3 | 13) 2 | 14) 3 | 15) 3 | 16) 2 |
| 17) 2 | 18) 4 | 19) 2 | 20) 1 | 21) 1 | | | |

## మాదిరి ప్రశ్నలు

1. మాట్లాడే భాష, రాసే భాషకు ఎక్కువ తేడా ఉండరాదు అనేది ఏ భాష ముఖ్యోద్దేశం?
   1) గ్రాంథికం 2) ప్రామాణికం 3) వ్యవహారికం 4) మాండలికం

2. వ్యవహారిక భాషను సమర్థిస్తూ 'గ్రామ్యవాద విమర్శనం' అనే గ్రంథాన్ని రాసినవారు?
   1) గురజాడ అప్పారావు 2) పానుగంటి లక్ష్మీనరసింహం
   3) మల్లాది సూరన 4) గిడుగు రామమూర్తి

3. హేతువాదాన్ని స్వీకరించి భాష కూడా జన్మసిద్ధమేనని పేర్కొన్న భాషావేత్త?
   1) బ్లూ ఫీల్డ్ 2) మాక్స్‌ముల్లర్ 3) యాస్కాచార్యుడు 4) నోమ్ ఛామ్స్కీ

4. 'ప్రతి వ్యక్తి మాట్లాడేది మాండలికమేగానీ భాష కాదు. మాండలికాల సమాహార రూపమే భాష' అని పేర్కొన్నవారు?
   1) గిడుగు రామమూర్తి 2) మాక్స్ ముల్లర్ 3) సర్‌జార్జ్ గ్రియర్సన్ 4) సి.పి. బ్రౌన్

5. వ్యవహారిక భాషావాదాన్ని సమర్థిస్తూ గ్రామ్యమా? గ్రాంథికమా? అనే రచన చేసినవారు?
   1) పానుగంటి లక్ష్మీ నరసింహం 2) మల్లాది సూర్యనారాయణ శాస్త్రి
   3) పురాణపండ మల్లయ్య శాస్త్రి 4) చిలకమర్తి లక్ష్మీనరసింహం

6. దేశంలో ఒకే విద్యా ప్రమాణాలను సాధించడానికి ప్రాథమిక దశ విద్యార్థుల కోసం వేటిని ప్రవేశపెట్టారు?
   1) బోధనోపకరణాలు 2) బోధనా సోపానాలు 3) కనీస అభ్యసన స్థాయిలు 4) బోధనా లక్ష్యాలు

7. ద్వితీయ భాషగా తెలుగు బోధన ముఖ్య ఉద్దేశం?
   1) ఆ భాషలో చక్కగా చదవడం, రాయడం నేర్చుకోవడం
   2) ఆ భాషలోని సాహిత్యాన్ని చదివి ఆనందించడం
   3) ఆ భాషలో ఉత్తమ రచనలు చేయడం
   4) ఆ భాషలో విశేష పాండిత్యం గడించడం

8. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులే పలుకుతుంది' అనే నానుడి ఏ భాషావాదాన్ని సమర్థిస్తుంది?
   1) సత్యస్విద్ధవాదం 2) క్రమ పరిణామ వికాస వాదం
   3) సాంకేతిక వాదం 4) సంపాదన వాదం

9. బెంజిమన్ బ్లూమ్ ప్రతిపాదించినవి?
   1) బోధన సోపానాలు 2) బోధనా లక్ష్యాలు 3) కనీస అభ్యసన స్థాయిలు 4) బోధనోపకరణాలు

10. పాఠ్యభాగ ఇతివృత్తం, కవి పరిచయం, పూర్వగాథలు మొదలైన విశేషాలు ఏ లక్ష్యం కిందకు వస్తాయి?
   1) విషయ జ్ఞానం 2) భాషా జ్ఞానం 3) సాహిత్య జ్ఞానం 4) అవగాహన

**11. ఉదహరించడం అనేది ఏ లక్ష్యం స్పష్టీకరణ?**

1) జ్ఞానం 2) అవగాహన 3) అభివ్యక్తి 4) భాషాభిరుచి

**12. 'మానవుడు శైశవావస్థ నుంచి తన హావభావాలను, హాస క్రోధానురాగాలను, ఆలోచనలు, ఆచరణలను ఏ భాషా ముఖంగా వ్యక్తం చేస్తున్నాడో, ఆ భాషే అతడి మాతృభాష' అని ఎవరన్నారు?**

1) గొడవర్తి సూర్యనారాయణ 2) కె.ఎం. మున్షీ

3) మహాత్మాగాంధీ 4) విశ్వకవి రవీంద్రుడు

**13. పోలికలు, భేదాలు చెప్పడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణలు?**

1) జ్ఞానం 2) అవగాహన 3) అభిరుచి 4) రసానుభూతి

**14. 'విద్యార్థులు మూఢాచారాలు పాటించకుండా హేతుబద్ధంగా జీవించడం' అనేది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?**

1) అవగాహన 2) సముచిత మనోవైఖరులు

3) భాషాప్రయుక్తం 4) సంస్కృతీ సంప్రదాయాలు

**15. విద్యార్థులు 'కన్నుల పండుగ' అనే జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం చెబుతారు. ఇది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?**

1) జ్ఞానం 2) అవగాహన 3) అభివ్యక్తి 4) భాషాభిరుచి

## సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 4 | 4) 2 | 5) 2 | 6) 3 | 7) 1 | 8) 4 |
| 9) 2 | 10) 1 | 11) 2 | 12) 1 | 13) 2 | 14) 2 | 15) 2 | |

www.sakshieducation.com